


నిశ్శబ్దం.

నిర్మానుష్యం.

కళ్ళనిండా ఆవేదన అశ్రురూపంలో కరిగించుకుంటూ నిప్పుల సెగలు సూరిగాడి మనసు, శరీరాన్ని తూట్లు పొడుస్తున్నాయి. తప్పదు. తాను బయటకి రాక తప్పదు.

రెక్కాడితేనే డొక్కాడని పరిస్థితి తనది.

"ఇయ్యాల ఎట్లాగైనా పైసల బందోబస్తు చెయ్యాలి." అనుకున్నాడు.

అతన్కికి తన కూతురు గుర్తుకొచ్చింది. మూడు రోజుల్నించి జ్వరం. గవర్న మెంటు హాస్పి టల్లో చచ్చీ చెడి గంటల కొద్ది నిల్చుంటే వాళ్ళిచ్చిన మం దులు తన పేద రికాన్ని వెక్కి రిం చాయి.

అస్సలు - రెండు రోజులనుంచీ తింటానికే కూడు లేదు. నాలుగేళ్ళ నుంచీ రిక్షాలాగుతున్నాడు. కానీ, ఏం లాభం? ప్రతివాడికి రిక్షాలో కూర్చోవాలంటే నామోషి కాబోలు. ఆటోలలో ఎక్కుతున్నారు. దిగుతున్నారు.

ఆటోలు కూడా చీమల్లా ఎక్కువైపోయాయి. వేగం, అంతావేగం, హడావిడి. తొందర. ఎంత తొందరగా గమ్యం చేరుకుంటే అంతమంచిదనే ఆత్రం మనుషుల్లో అధికమైపోయింది.

పొద్దున్నుంచీ సాయంత్రం దాకా రిక్షాలాగితే రోజుకి సరిపడని గిరాకీ దొరుకుతుందతనికి.

ఒకరోజు భారత్ బంద్!

మరో రోజు అభ్యుదయ పార్టీ వలన బంద్!!

ఇంకో రోజు ఇంకొక పార్టీ వలన రాస్తారోకోలు!!!


"దేవుడా! ఏంటిది? ఎందుకీ బందులు? ఎందుకీ రాస్తారోకోలు?? ఇవి పేదలపాలిట రోకళ్ళ పోట్లుగా తయారవుతున్నాయ్. నా పెళ్ళాం - నా పిల్లలు ఎట్లా బతికేది?"

సూరిగాడు తల బాదుకున్నాడు.

అయితే మూడు రోజుల్నుంచీ సూరిగాడు రిక్షాని బయటకు తీయలేక పోతున్నాడు. రెండు అభ్యుదయ పార్టీల మధ్య సంఘర్షణతో నగరమంతా నక్కి కూర్చుండిపోయింది.

రెండు రోజులు బయటకి వెళ్ళాలంటే వణికిపోయాడు.

ఇప్పుడు తనికి మనసులో తెగింపు వచ్చేసింది.



## రిస్క్ తీసుకోను

రవీనాటాండన్‌కు వయస్సు ముదిరిపోతున్నా, పెళ్ళిమాట మాత్రం ఎత్తడంలేదు. అదేమిటి అంటే 'డేటింగ్ చెయ్యడం వరకూ ఓకే కానీ, పెళ్ళి చేసుకొని రిస్క్ తీసుకోదలుచుకోలేదు అంటోంది. అక్షయ్ కుమార్‌తో ఎఫైర్ ముగిసిపోయిన తరువాత ఆ షాక్ నుండి తేరుకోవడానికి నాకు చాలా సమయం పట్టింది. కాబట్టి అలాంటి ఆలోచన ప్రస్తుతానికి లేదు అని చెబుతోంది. (గోటితో పోయేదాన్ని గొడ్డలిదాకా తెచ్చుకోవడం ఎందుకు అని రవీనా ఉద్దేశ్యం.)

మెల్లగా రిక్షాని రోడ్డు మీదికి తీసు కొచ్చాడు.

అంతటా నిర్మానుష్యం అలుముకుంది.

ఔనుమరి. అందరికీ భయమే - మరి.

అటు పోలీసులు ఇటు అభ్యుదయ పార్టీలు. ఎవరికి కోపం వచ్చినా తనలాంటి బీదోళ్ళ మీదనే!!

కానీ, సూరిగాడి హృదయాంతరాలల్లో ఎక్కడో ఏ మూలనో చిన్న ఆశ. అర్జంటుగా వెళ్తే గిరాకీలు దొరుకుతాయని ఆశ.

ఆ పైసల్తో తన బిడ్డని ఓ మంచి డాక్టరు దగ్గర చూపించుకోవచ్చనే ఆశ.

సూరిగాడు రిక్షాని మెయిన్‌రోడ్డు మీదికి తీసుకొచ్చాడు.

దూరంగా... నినాదాలు చేస్తూ ఓ అభ్యుదయ పార్టీవాళ్ళు ఎవరైనా షాపులు తెరిస్తే జబర్దస్తీగా మూయించేస్తున్నారు.

ఒకటో... రెండో... రోడ్డు మీదనుంచి వెళ్ళే వాహనాలను ఆపి బెదిరిస్తున్నారు.

సూరిగాడికి భయం వేసింది. తను, వాళ్ళ కంటపడితే ఇంకేముందీ? తనని, తన రిక్షాని బతకనివ్వరు.

అతను రిక్షాని చిన్న సందులో చాటుగా తీసుకెళ్ళాడు.

మందుల షాపొకటి తెరచినట్లుంది. వాళ్ళు అరుస్తున్నారు. బండబూతులు విసురుతున్నారు. ఐకమత్యం లేదంటున్నారు. స్వార్థపరులు గద్దె దిగాలంటే అందరు ఏకం కావాలని ఈలలు వేస్తున్నారు. బాగా తాగినట్లున్నారు. గంతులు వేస్తున్నారు.

సూరిగాడు తొంగి, తొంగి అంతా గమనిస్తున్నాడు.

ఆలోచిస్తున్నాడు.

ప్రత్యర్థులను గద్దె దించాలంటే ఇదేనా మార్గం? చివరికి మందుల షాపు కూడా మూయిస్తే ఆదెవరికి నష్టం? తనతోటి వాళ్ళకే కదా!? కార్యం సాధించడమంటే ఇదేనా?

గాంధీ మహాత్ముడు కూడా చేశాడు. ఎట్లా చేశాడు? ఇట్లా మాత్రంకాదు. అసలు వీళ్ళు దేశంకోసం చేస్తున్నారా? ఏమో!? నాలుగు పైసలు చేతిలో పడేసి రెండు చుక్కల కల్లో, సారానో పడేస్తే చేసే రకం వీళ్ళది.

డబ్బుకోసం, ఎవరు డబ్బిస్తే వాళ్ళ తరపున గలాట చెయ్యటమే వీళ్ళ ప్రధాన లక్ష్యం. మూర్ఖులు!!!

సూరిగాడు చదువుకున్న వాడికంటే గొప్పగా తనలో తాను గొణుక్కున్నాడు.

గడబిడ చేస్తున్న వాళ్ళు వెళ్ళిపోయారు.

సూరిగాడి గుండెల్లో మళ్ళీ ధైర్యం, తెగింపు పుట్టుకొచ్చాయి.

మెల్లగా రిక్షాని రోడ్డు మీదకి లాక్కొచ్చాడు.

ఒకతను తనవైపే పరుగెత్తుకుంటూ వస్తున్నాడు - రొప్పుతూ, చెమటలు కక్కుతూ. సూరిగాడు అదిరిపోయాడు.


వచ్చినతను ఆత్రంగా 'ఏయ్ రిక్షా! అర్జంటుగా హాస్పిటల్‌కి వెళ్ళాలి. వస్తావా?' అన్నాడు.

సూరిగాడికి ప్రాణం లేచొచ్చింది.

"పదండి బాబూ! అడ్డదారిన తీసుకెళ్తా."

"నా కోసం కాదు. నా భార్య డెలివరీ, అదే నొప్పులు పడుతోంది. పిచ్చినా కొడుకుల్తో ఎంత కష్టం వచ్చింది. ఎక్కడ చూసినా బందులు, రాస్తారోకోలు. నడునడూ. నీకెంత కావాలంటే అంతిస్తాను."

అతను జవాబు వినిపించుకోకుండా రిక్షా



ఎక్కి కూర్చున్నాడు. ఆగకముందే అతను రిక్షా మీదనుంచి దూకి ఇంట్లోకి పరుగెత్తాడు. ఏ మాత్రం ఆలస్యం చేయక భార్యని పట్టుకుని తీసుకొచ్చాడు.

సూరిగాడికి పాపం అనిపించింది. తన భార్య కాన్పులో పడిన కష్టాలు గుర్తుకి తెచ్చుకున్నాడు.

ఆవిడ ఇప్పుడో అప్పుడో అన్నట్లు బాధతో మెలికలు తిరిగిపోతూ అతి కష్టంగా రిక్షా ఎక్కింది.

వాళ్ళిద్దరినీ ఎక్కించుకుని తన గుడిసెముందు నుంచీ వెళ్ళే సన్నని ఇరుకైన అడ్డదారిలో మెల్లగా రిక్షా తొక్కుతున్నాడు - సూరిగాడు.

వేగంగా నడిపితే కుదుపులకి ఆడమనిషికి ఎంత కష్టమౌతుందో అతనికి బాగా తెలుసు.

సూరిగాడికి హుషారెక్కువైంది.

"దేవుడా! గిరాకీ ఇప్పించావ్. పైసలకి పైసలొస్తాయి. పుణ్యం కూడా దక్కుతుంది..."

అనుకున్నాడు మనసులో.

సూరిగాడి ఇల్లు దగ్గరయింది.

అంతే!!

సూరిగాడి గుండెల్లో గునపాలు గుచ్చుకున్నాయి.

మూడేళ్ళ బిడ్డని ఎత్తుకుని వాడి భార్య పరుగెడుతూ ఎదురుగా వస్తోంది.

"ఎక్కడికి పోయావ్, మావా? నీ కొరకే ఎదుకుతున్నా. బిడ్డ కండ్లు తేలేస్తోంది. భయమేస్తోంది, మావా! దవాఖానాకి తీసుకెళ్దాం...."

సూరిగాడు ఇరకాటంలో పడ్డాడు.

ఒకే రిక్షాలో నలుగురిని మామూలు సమయాలలో కూర్చోబెట్టుకోవచ్చు. నొప్పులు పడుతూ రిక్షా మొత్తం ఆక్రమించుకుని భర్త ఒడిలో తలానిచ్చి మూలుగుతున్న ఆమెని చూస్తూ చూస్తూ సర్దుకుని కూర్చోమని ఎట్లా చెప్పాలో తెలీటం లేదతనికి.

"ఏరా, ఎవరువీళ్ళు?" అడిగాడతను.

"ఇది నా పెండ్లాంబాబు. నా బిడ్డకు రెండురోజుల నుంచి జ్వరం...."

"అరె! అట్లాగా, పర్వాలేదు. మేము కొంచెం సర్దుకుంటాం. పాపని ఒళ్ళో కూర్చోబెట్టుకుని కూర్చోమను."

"అట్లాగే బాబూ. మీ బాంచను."

భార్యా బిడ్డల్ని వాళ్ళ కాళ్ళ క్రింద కూర్చోబెట్టాడు.

బరువు ఎక్కువ. అడ్డదారి. ఎగుడు దిగుడులు. అయినా సూరిగాడు రొప్పుతూ రవ్వంత వేగంగా తొక్కాలని ప్రయత్నిస్తున్నాడు.

మోకాళ్ళు, పిక్కలు గుంజటం మొదలెట్టాయి.

ఖాళీకడుపు.

నీరసం.

అయినా రిక్షా తొక్కుతున్నాడు సూరిగాడు.

అప్పుడతనికి గిరాకి ఇచ్చే డబ్బుల మీద ధ్యాసలేదు. రిక్షా క్షేమంగా హాస్పిటల్ వరకు చేరాలి. తన బిడ్డని కాపాడుకోవాలి - అనే ఆత్రం ఉంది. నిస్సహాయతవుంది. దానితో బాటు బందులు నిర్వహిస్తున్న పెద్ద మనుషుల మీద ఉక్రోషం ఉంది.

అడ్డదారి అయిపోయింది.

మెయిన్‌రోడ్డు మీదునుంచి రెండొందలు మీటర్లు నడిపించి మళ్ళీ మరో అడ్డదారి తొక్కితే ఇహ ప్రమాదం లేదు. హాస్పిటల్ చేరుకున్నట్లే.

సూరిగాడు కిందికి దిగి రిక్షాని మెయిన్‌రోడ్డు మీదికి తీసుకువచ్చాడు.

జరగబోయే ప్రమాదం అతనికి ముందే తెలిస్తే అతనేం చేసేవాడో ఆ దేవునికి తెలుసు. ఎడమ కన్ను అదురుతోంది. అనుకున్నంత అయింది.

అభ్యుదయ పార్టీవాళ్ళు యమభటుల్లా ఎదురుగా రానే వచ్చారు. వచ్చిరాగానే సూరిగాడి చొక్కా పట్టుకుని "ఏందిరా? మేమింత కష్టపడుతుంటే నీకు సమజ్ కాలేదుబే.....

"అదికాదు, దొరా!"

థూ నీయమ్మా "గదంతా మాకేం తెల్వదు.... దింపేయ్... వీళ్ళని ఇక్కడే దింపేయ్... లేకుంటే నువ్వు నీ రిక్షా ఉండవుమల్లా... దింపూ."

"అయ్యా... అయ్యా... ఇది నాబిడ్డ, దవాఖానాకి తీసుకెళ్తున్నా. రెండురోజుల కాడ్నుంచీ జ్వరంతో పరేషాన్ చేస్తోంది. ఆ అమ్మ పాపం నీళ్ళు పోసుకుంది. నెప్పులు పడుతోంది. మీకు దండం పెడతా. గీసారికి వదిలెయ్యండి. మీ బాంచను. మల్లా రిక్షా తొక్క.... నిజం. అయ్యా! గీసారికి పోనీయండి..."

"నోర్మూయ్! మంచిగా చెబితే నీకు సమజ్ కాదురా" బాడకావ్.

అభ్యుదయ పార్టీ వాళ్ళు సూరిగాడి భార్యని రెక్కపట్టుకుని గుంజిపారేశారు. ఆమె బిడ్డతో సహా పక్కనున్న బండరాయి మీదకెళ్ళి పడిపోయింది.

ఒళ్ళోని బిడ్డకి... తలకి... బలమైన దెబ్బ తగిలి రక్తం కారసాగింది.

తను వెంటనే రిక్షాదిగి, తన భార్యని రెండు చేతుల్లో ఎత్తుకుని హాస్పిటల్ వైపు వేగంగా నడిచి వెళ్ళిపోయాడు.

"ఒరేయ్, ఈ బేవకూఫ్‌గాన్ని మల్లొకసారి ఇట్లా చేయకుండా చెయ్యాలిరా..." అన్నాడొక అభ్యుదయ గుట్కా నములుతున్న యువకుడు. దేశభక్తుడు.


అంతే సూరిగాడి రిక్షాని కిందా మీద అడ్డంగా, నిలువుగా తోచినట్లు పడేశారు.


చక్రాలు బెండ్ అయ్యాయి.

హ్యాండిల్ ఒక పక్కకి తిరిగిపోయింది.

సీట్లు చిందరవందరగా చిరిగిపోయాయి.

సూరిగాడు గుడ్లు తేలేశాడు.





## పెళ్ళయ్యాక నటిస్తాను

సొనాలి బింద్రే తన ప్రియుడు గోల్డీబెహల్‌తో ఎంగేజ్‌మెంట్ అయ్యాక, పెళ్ళయిన తరువాత కూడా సినిమాల్లో నటిస్తావా అని అడిగితే 'ఏం పెళ్ళయితే సినిమాల్లో నటించ కూడదా, అయినా పెళ్ళికి నటనకీ సంబంధం ఏముందీ' అంటూ మూతి మూడు వంకర్లు తిప్పింది. ప్రస్తుతం సొనాలి తెలుగులో మాత్రం రెండు సినిమాల్లో నటిస్తోంది. హిందీలో సినిమాల్లేక బుల్లితెరను ఆశ్రయించింది. ఆ కాంట్రాక్ట్ కూడా త్వరలో ముగిసిపోతుంది. ఇక సొనాలికి మనవాళ్ళు పెళ్ళయిన తరువాత సినిమాల్లో ఛాన్స్‌లు ఇస్తారా అన్నది సందేహమే. కరిష్మా కూడా ఇలాగే స్టేట్‌మెంట్స్ పారేస్తున్నా, వీరిద్దరికీ సినిమాల్లో ఇప్పుడు ఛాన్స్‌లు రావడమే గగనంగా ఉంటే ఇక పెళ్ళయ్యాక సంగతి వేరే చెప్పాలా?

అతనికి ఇప్పుడు ఏడుపు రావటంలేదు.

అతని మెదడు పన్చెయ్యడం మానేసింది.

అభ్యుదయ పార్టీ వాళ్ళు నానా హంగామా చేసేసి వెళ్ళిపోయారు.

సూరిగాడు రిక్షా వైపే చూస్తున్నాడు.

ఆ రిక్షా.

తనకున్న ఒక్కగానొక్క ఆధారం.

ఆ రిక్షా.

ఇప్పుడది పనికిరాకుండా పోయింది.

ఎట్లా?

ఇప్పుడెట్లా??

అతని గుండెల్లో తుపాకులు పేలుతున్నాయి.

అతని మనసుల్లో శాపనార్థాలు మౌనంగా పచార్లు చేస్తున్నాయి.

"మావా!"

గట్టిగా అరచిన భార్య గొంతువిని ఉలిక్కిపడ్డాడు సూరిగాడు.

నిర్జీవమైన చూపులతో అటువైపు చూశాడు.

"మావా! అయిపోయింది. అంతా అయిపోయింది, మావా! సూడు, మావా! మన బిడ్డ దిక్కు సూడు మావా..."

ఆమె గుండెలు బాదుకుంటూ, ఏడుస్తూ నేలమీద చేతులు రాస్తోంది.

సూరిగాడు మెల్లగా ఆమె దగ్గరకు వచ్చాడు.

బిడ్డని ఒళ్ళోకి తీసుకున్నాడు.

బిడ్డ ఎప్పుడో చల్లబడిపోయింది.

అప్పుడు వచ్చింది ఏడ్పు సూరిగాడికి.

గుండెలు పగిలిపోయాలా అరిచాడు.

"ఒరేయ్ బద్మాష్‌లారా! బందులు, రాస్తారోకోలు ఎందుకురా? ఎవరికోసంరా? దేశం కోసంరా? దేశ మంటే మట్టికాదురా. మనుషులు - అని సినిమా పాట విన్నార్రా మీరు? పోండిరా, పోండి. ఇంకా చంపండి. అందరిని మా లాంటి పేదోళ్ళని సంపేసి మజా చేసుకోండిరా...

థూ మీ బతుకులు పాడుగాను. సదువుకున్నాళ్ళు సదువురాని వాళ్ళ కన్నా అన్నాయంరా. మీరంతా ఎవరు పైసలిస్తే వాళ్ళు చెప్పినట్లు చేసి దేశాన్ని అమ్ముకునే వాళ్ళు మీరురా. నేను కాదు....

నా బిడ్డ పోయింది. నా బంగారు తల్లి పోయిందిరా! అయినా చేస్కోండిరా బందులు, చేస్కోండి విందులు."

సూరిగాడు ఏడుస్తూ, ఉన్మాదిలా, తప్పతాగిన వాడిలా నడిరోడ్డు మీద నిలబడి అటూ ఇటూ తిరుగుతూ అరుస్తున్నాడు. ఏడుస్తూనే ఉన్నాడు. చేతుల్లో నిర్జీవంగా పడుకున్న బిడ్డని మాటిమాటికి ముద్దు పెట్టుకుంటున్నాడు.

ఇప్పుడు సూరిగాడికి గిరాకి గురించి దిగులు లేదు.

ఇప్పుడు సూరిగాడికి తిండి గురించి బెంగ లేదు.

ఇప్పుడు సూరిగాడికి ఉన్నది ఒక్కటే బాధ.

తన బిడ్డకి... అంత్యక్రియలు చెయ్యడానికి పైసలు కావాలి.

అదీ ఇప్పుడతని ఏడుపు. దిగులు.

ఎవరిస్తారు?

ఏ అభ్యుదయ పార్టీ ఇస్తుంది?

ఏ అపోజిషన్ పార్టీ ఇస్తుంది?

"నాకిప్పుడు పైసలెవరిస్తారు?" నడిరోడ్డుమీద శవాన్ని చేతుల్లో పెట్టుకుని పిచ్చిగా అటూ ఇటూ చూస్తూ బిగ్గరగా ప్రశ్నిస్తుంటే అతనికి తోడుగా ప్రకృతి కూడా ప్రతిధ్వనితో ప్రశ్నిస్తోంది. ఏడుస్తోంది

"నాకిప్పుడు పైసలెవరిస్తారు?" ❃

